మధ్యాహ్న భోజన వర్కర్లకు సదస్సు

మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెంఎడ్యుకేషన్, నవంబర్ 30: జిల్లాలోని మధ్యాహ్న భోజన వర్కర్లకు శనివారం డీఈవో వెంకటేశ్వరాచారి అధ్యక్షతన శనివారం స్థానిక ఆనందఖని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు జరిగింది. కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజనం తయారు చేసే గ్రూప్ సభ్యులు తప్పనిసరిగా శుచి, శుభ్రత పాటించాలన్నారు. పాఠశాలకు వచ్చిన బియ్యాన్ని ముందుగానే శుభ్రపర్చుకుని, శుభ్రమైన డబ్బాలో వేసుకుని, శుభ్రమైన నీటితో మాత్రమే వంట చేయాలని అన్నారు. ఎటువంటి ఇబ్బందులు కలిగినా వెంటనే పై అధికారులకు తెలపాలని కోరారు. జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కో-ఆర్డినేటర్ సతీష్‌కుమార్, ఎఫ్ఏవో శ్రీనివాస్, ఎంఈవోలు ప్రభుదయాళ్, బాలాజీ, కృష్ణయ్య పాల్గొన్నారు.

నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలి : ఎస్పీ

శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లకు సూచనలు చేస్తున్న ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైం, నవంబర్ 30: పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించడమంటే దేశానికి సేవ చేయడంలో భాగమేనని ఎస్పీ బిరుదరాజు రోహిత్ రాజు అన్నారు. ఇటీవల తొమ్మిది నెలల శిక్షణ పూర్తి చేసుకున్న నూతన కానిస్టేబుళ్లలో 78 మందిని కొత్తగూడెం జిల్లాకు ప్రభుత్వం కేటాయించింది. వీరితో ఆయన శనివారం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో సమావేశమయ్యారు. ఎస్పీ మాట్లాడుతూ..క్రమశిక్షణ, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించడం ద్వారా ప్రజలలో పోలీస్ శాఖపై మరింత నమ్మకాన్ని పెంపొందించాలని కోరారు. ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, పీఆర్‌వో దామురూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల నియంత్రణకు కృషి చేయాలి

మాట్లాడుతున్న డీఎస్పీ రవీందర్‌రెడ్డి

పినపాక, నవంబర్ 30: బ్యాంకు సిబ్బంది, పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేస్తే సైబర్ నేరాలను నియంత్రించవచ్చునని మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి అన్నారు. శనివారం ఈ బయ్యారం పోలీస్ స్టేషన్‌లో మండలంలోని వివిధ బ్యాంకు మేనేజర్లతో సైబర్ నేరాలు, భద్రతా ప్రమాణాలు, సీసీ కెమెరాల ఏర్పాటు తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. సైబర్‌క్రైమ్ హెల్ప్‌లైన్ టోల్ ఫ్రీ 1930 ను ప్రజలకు తెలపాలన్నారు. ఈబయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రాజ్‌కుమార్, బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

బ్యాంకుల్లో సీసీ కెమెరాలు ఉండాలి

ఇల్లెందు, నవంబర్ 30: బ్యాంకు లోపల, బయట సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను అన్నారు. శనివారం ఇల్లెందు సబ్‌డివిజన్ పరిధిలో ఉన్న బ్యాంకర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సీసీ కెమెరాల యాక్సెస్ తప్పనిసరిగా పోలీస్ స్టేషన్లోని సీసీ టీవీ కంట్రోల్ రూంకు కనెక్ట్ చేయబడాలన్నారు. బ్యాంకు లోపల, బయల రాత్రివేళల్లో సెక్యూరిటీ గార్డులను నియమించాలని వారి పూర్తి వివరాలు పోలీస్‌స్టేషన్‌లో ఇవ్వాలని సూచించారు.

కాస్మోటిక్స్, నిత్యావసరాలు సక్రమంగా అందజేయాలి

భద్రాచలం, నవంబర్ 30: గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ, గురుకుల పాఠశాలలు, కళాశాలలు, వసతిగృహాలకు జీసీసీ ద్వారా సరఫరా చేసే కాస్మోటిక్స్, నిత్యావసరాలు నాణ్యతతో కూడినవి పరిశీలించాకే సంబంధిత గోడౌన్ల మేనేజర్, అకౌంటెంట్‌లకు ఇండెంట్ ప్రకారం సక్రమంగా సకాలంలో అందించాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ జీఎం సీతారాంనాయక్ అన్నారు. శనివారం ఐటీడీఏ సమావేశమందిరంలో జిల్లాలోని గిరిజన సహకార సంస్థ సొసైటీల మేనేజర్లు, అకౌంటెంట్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సివిల్‌సప్లయ్ ద్వారా జీసీసీకి వచ్చే బియ్యం నాణ్యత పరిశీలించాలని, హాస్టళ్లకు సన్నబియ్యం మాత్రమే సరఫరా చేయాలన్నారు.

ప్రారంభమైన ఉర్సు ఉత్సవాలు

ప్రారంభమైన ఉర్సు ఉత్సవాలు

ఇల్లెందు, నవంబర్ 30: ఇల్లెందు సత్యనారాయణపురం హజరత్ నాగుల్‌మీరా మౌలాచాన్ దర్గాహ్ షరీఫ్ ఉర్సు ఉత్సవాలు శనివారం సాయంత్రం ప్రారంభమయ్యాయి. ఇల్లెందు ఐదో నెంబర్ బస్తీ హజరత్ ఖాసీం దుల్హ దర్గా షరీఫ్ నుంచి ఊరేగింపు బయలుదేరడంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి, ఉర్సు ఉత్సవాలు కులమతాలకు అతీతంగా అధిక సంఖ్యలో భక్తులు హాజరై భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. భక్తుల కోసం దర్గా కమిటీ ఆధ్వర్యంలో అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
BUSINESS OFFER
★బియ్యం, ధాన్యం, వడ్లు టన్నులు టన్నులు కొంటాం. మాది అతి పెద్ద రైస్ ఎక్స్‌పోర్ట్ బిజినెస్. ధాన్యం, రైస్ వ్యాపారస్తులు & ఆల్ ఫుడ్ ఐటమ్స్ అమ్మేవారు, రైస్ మిల్లర్లు, మీడియేటర్స్, ఈ బిజినెస్‌లో పెట్టుబడి పెట్టే పార్టనర్స్ డైరెక్ట్: 8008251356.
NT-339341-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

జూలూరుపాడు/ పాల్వంచ/ ఇల్లెందు, నవంబర్ 30: గురుకుల, సంక్షేమ హాస్టళ్లు, జిల్లాపరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లోపం కారణంగా రాష్ట్రంలోని వివిధచోట్ల ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు అస్వస్థులవుతున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఇలా జరుగుతున్నదన్న ఆగ్రహంతో, నిరసనతో రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ పిలుపునిచ్చాయి. జూలూరుపాడు, పాల్వంచ మండలాల్లో విద్యాసంస్థలలు మూతపడ్డాయి. వంశీ, పవన్‌కుమార్, చింటూ, వంశీ, పవన్, సురేష్, రవి, కిశోర్, నరేష్, రాంచరణ్ పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

అంటువ్యాధి కాదది.. అంటించుకునే వ్యాధి

అవగాహన ఉన్నప్పటికీ అవే పోకడలు
ఏటా పెరుగుతున్న హెచ్ఐవీ కేసులు
జిల్లాలో 2,726 మంది రోగులు
ఎనిమిది నెలల్లో 180 కేసుల నమోదు
నేడు ప్రపంచ ఎయిడ్స్ దినం

ప్రభుత్వ ఆసుపత్రి ఐసీటీసీ పరీక్షా కేంద్రంలో కౌన్సిలరు

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ): పరీక్షా కేంద్రానికి వెళ్లాలంటేనే వణుకు పుట్టే ఆ రోగం జనాన్ని పట్టిపీడిస్తున్నా యువత పోకడల్లో మార్పు రావడం లేదు. ప్రపంచాన్ని జడిపిస్తున్న ఎయిడ్స్ మహమ్మారి కేసులు ఏటికేడు పెరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు అవగాహన కల్పిస్తున్న నేపథ్యంలో పల్లెల్లో పాజిటివ్ కేసుల సంఖ్య పెద్దగా లేకున్నా.. పట్టణాల్లో మాత్రం పెరుగుతూనే ఉన్నాయి. వైద్యారోగ్యశాఖ స్క్రీనింగ్‌లోని అంశాల ప్రకారం.. ఇప్పటివరకు భద్రాద్రి జిల్లాలో 2,726 మంది ఎయిడ్స్ రోగులు మందులు వాడుతున్నారు. గత జనవరి నుంచి అక్టోబర్ వరకు 83,923 మందికి రక్తపూతలు తీయగా వారిలో 180 మందికి హెచ్ఐవీ ఉన్నట్లు తేలింది.

ప్రతి నెలా పదుల సంఖ్యలో కేసులు

జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు 2,726 హెచ్ఐవీ పాజిటివ్ కేసులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇందులో భద్రాచలం ఐఆర్‌టీ సెంటర్‌లో 2,726 మంది మందులు వాడుతున్నారు. ఇందులో 1,206 మంది ఆసరా పింఛన్లు పొందుతున్నారు. ప్రతి నెలా 10 నుంచి 44 కొత్త కేసులు నమోదవుతున్నాయి. ఇందులో గర్భిణులు కూడా ఉంటుండడం గమనార్హం. ఇప్పటివరకు హైరిస్క్ ప్రవర్తన కలిగిన వ్యక్తులు 8,164 మంది ఉన్నారు. వీరికి సేవలు అందించేందుకు జాగృతి, గాడ్ థెరిస్సా, సెక్కూర్, సంస్థలు పని చేస్తున్నాయి. జిల్లాలో ఐసీటీసీ కేంద్రాలు 8 పని చేస్తున్నాయి. కొత్తగూడెం ఆసుపత్రి, ఇల్లెందు, భద్రాచలం, పాల్వంచ, అశ్వారావుపేట, మణుగూరులో అందుబాటులో ఉంచారు. NACO AIDS యాప్‌ను, 1047 టోల్‌ఫ్రీ నెంబర్‌ను అందుబాటులోకి తెచ్చారు.

ఐదేళ్ల నుంచి కేసులిలా..

2019-20 సంవత్సరంలో 48,193 మందికి పరీక్షలు చేయగా 235 మందికి పాజిటివ్ వచ్చింది. 2020-21లో 60,387లో 268 మందికి, 2022-22లో 65,423 మందిలో 262 మందికి, 2022-23లో 96,145 మందిలో 329 మందికి, 2023-24లో 1,63,382 మందిలో 388 మందికి, 2024-25లో 87,923 మందిలో 180 మందికి పాజిటివ్ రిపోర్టులు వచ్చాయి.

అవగాహన కల్పిస్తున్నాం..

ప్రధాన సెంటర్లలో ఏటా పరీక్షలు చేస్తున్నాం. స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తున్నాం. ప్రతి ఆసుపత్రిలో అవగాహన కేంద్రాలు ఉన్నాయి. హెచ్ఐవీ అంటు వ్యాధి కాదు.. అంటించుకునే వ్యాధి. లైంగిక సంపర్కం వల్ల ఒకరి నుంచి మరొకరికి సంక్రమిస్తుంది. **– డాక్టర్ భాస్కర్‌నాయక్, డీఎంహెచ్‌వో, భద్రాద్రి కొత్తగూడెం**

ఉమ్మడి జిల్లాపై.. 'ఫెంగల్' ఎఫెక్ట్

తుపానుతో చల్లబడిన వాతావరణం
చలి పెరగడంతో వణుకుతున్న జనం
ధాన్యం ఆరబోసిన రైతుల్లో ఆందోళన

బూర్గంపహాడ్ : ధాన్యంపై పరదాలు కప్పుతున్న రైతులు

దుమ్ముగూడెం : ధాన్యంపై బరకాలు కప్పిన రైతులు

బంగాళాఖాతంలో ఏర్పడిన 'ఫెంగల్' తుపాను ప్రాభావం ఉమ్మడి జిల్లాపై పడింది. దీంతో రెండు రోజులుగా వాతావరణం చల్లబడింది. ఫలితంగా చలి తీవ్రత పెరగడంతో జనం వణికిపోతున్నారు. మరోవైపు కల్లాల్లో ధాన్యాన్ని ఆరబోసిన అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఈ తుపాను కారణంగా ఇప్పటికే పొరుగు రాష్ట్రమైన ఏపీలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దాని సమీపానే ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లాపై దీని ఎఫెక్ట్ మరింత స్పష్టంగా కన్పిస్తోంది. జిల్లా వ్యాప్తంగా దట్టమైన మేఘాలు అలుముకున్నాయి. తెల్లవారింది మొదలు రాత్రి వరకు ఒకే రకమైన వాతావరణం ఉంటోంది. భానుడి జాడ కూడా కన్పించడంలేదు. ఈదురుగాలులు వీస్తుండడంతో పిల్లలు, వృద్ధులు చలికి వణికి పోతున్నారు. అసలే చలికాలం కావడం.. దానికి ఈ తుపాను తోడు కావడం వంటి కారణాలతో చలి తీవ్రత గణనీయంగా పెరిగింది. వర్షాలు కూడా కురిసే అవకాశం ఉండడంతో రైతులందరూ కల్లాల్లోని తమ ధాన్యాన్ని కాపాడుకునేందుకు ధాన్యపు రాశులపై టార్పాలిన్లు కప్పుతున్నారు. **–నమస్తే తెలంగాణ నెట్‌వర్క్**

టీబీజీకేఎస్ నాయకుడు రంగనాథ్‌కు సన్మానం


రంగనాథ్‌ని సన్మానిస్తున్న హరిప్రియ, దిండిగాల రాజేందర్

ఇల్లెందు, నవంబర్ 30: ఇల్లెందు సింగరేణి ఏరియా టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ జనరల్ సెక్రటరీ రంగనాథ్‌ను పట్టణంలోని సీఆర్ క్లబ్‌లో మాజీ ఎమ్మెల్యే హరిప్రియానాయక్, నాయకులు దిండిగాల రాజేందర్ శనివారం సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు సిలివేరి సత్యనారాయణ, దేవీలాల్, జేకే శ్రీను, పేరంగుల పోశం, పరుచూరి వెంకటేశ్వర్లు, జాఫర్, ప్రమోద్, రాజేశ్ పాల్గొన్నారు.

ఊకే అబ్బయ్య కుటుంబానికి పరామర్శ

ఇల్లెందురూరల్, నవంబర్ 30: ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ జడ్పీ మాజీచైర్మన్ బిందు శనివారం మండలంలోని హనుమంతులపాడు గ్రామంలో అబ్బయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శీలం రమేశ్, వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్‌కుమార్, మాజీ ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, గాజి,రేణుక, సుగుణమ్మ ఉన్నారు.

అబ్బయ్య కుటుంబ సభ్యులతో సత్యవతి రాథోడ్

బ్యాటరీ దొంగలను పట్టుకున్న గ్రామస్తులు

దుమ్ముగూడెం, నవంబర్ 30: మండలంలోని రేగుబల్లి గ్రామంలో ఇసుక ర్యాంపు సమీపంలో నిలిపి ఉంచిన వాహనాలకు సంబంధించిన బ్యాటరీలను నలుగురు మహిళలు దొంగిలించిన ఘటన శనివారం చోటుచేసుకుంది. రేగుబల్లి ఇసుక ర్యాంపు వద్ద వాహనాల నుంచి ఆరు బ్యాటరీలు దొంగిలిస్తుండగా అక్కడే ఉన్న సూపర్‌వైజర్ జెట్టి వెంకట్రాజు చూసి గ్రామస్తులకు తెలిపాడు. గ్రామస్తుల సహకారంతో నలుగురు మహిళలను పట్టుకోగా అప్పటికే వారు రెండు బ్యాటరీలను ఆటోలో ఇతర వ్యక్తుల సాయంతో పంపారు. అయితే వారి వద్ద నాలుగు బ్యాటరీలను స్వాధీనం చేసుకుని స్టేషన్‌లో అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైతుల సమస్కలు పరిష్కరించాలి

చండ్రుగొండ, నవంబర్ 30: రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం చండ్రుగొండలో జరిగిన సీపీఎం మహాసభలో ఆయన మాట్లాడారు.

పదవీ విరమణ చేసిన జయశ్రీకి సన్మానం

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 30: వైద్య వృత్తిలో 38 ఏళ్లపాటు వివిధ హోదల్లో విధులు నిర్వహించి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌గా కొల్లు జయశ్రీ పదవీ విరమణ చేశారు. శనివారం వినాయకపురం పీహెచ్‌సీలో జయశ్రీ దంపతులను వైద్యాధికారులు సన్మానించారు.

నేటి నుంచి ప్రత్యేక పశువైద్య శిబిరాలు

బూర్గంపహాడ్, నవంబర్ 30: ఈనెల 1, 3, 5వ తేదీల్లో మండలంలో పశు శిబిరాలు నిర్వహించనున్నట్లు మండల పశువైద్యాధికారి బాలకృష్ణ, మోరంపల్లి పశువైద్యాధికారి రాజేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

సులానగర్ పీహెచ్‌సీలో బోర్ ఏర్పాటు

టేకులపల్లి, నవంబర్ 30: గీతాంజలి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ హైదరాబాద్‌కు చెందిన విద్యార్థులు స్ట్రీట్ కాజ్ అనే స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసుకొని తల్లిదండ్రులు ఇచ్చిన పాకెట్ మనీ, ఖాళీ సమయాల్లో పార్ట్‌టైం జాబ్ చేసి సంపాదించిన డబ్బుతో సులానగర్ పీహెచ్‌సీలో తాగునీటి కోసం వేసిన బోర్‌ను శనివారం డాక్టర్ కె. దినేశ్ బోర్‌ను ప్రారంభించారు.

103 శాతం ఉత్పత్తి సాధించిన మణుగూరు

మణుగూరు టౌన్, నవంబర్ 30: సింగరేణి మణుగూరు ఏరియాకు నవంబర్ నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించి 103 శాతంతో ముందంజలో ఉందని ఏరియా జీఎం దుర్గం రాంచందర్ అన్నారు. శనివారం జీఎం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. నవంబర్‌లో మణుగూరు ఏరియాలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 11,58,500 టన్నులకు గాను 11,90,920 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించామన్నారు.

బ్రిలియంట్‌లో రెడ్ డే వేడుకలు

బూర్గంపహాడ్, నవంబర్ 30: మండలంలోని సారపాక బ్రిలియంట్ కిండర్ గార్డెన్ స్కూల్‌లో రెడ్ డే వేడుకలను శనివారం నిర్వహించారు. బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బీఎన్ఆర్ వేడుకలను ప్రారంభించి కేక్ కట్‌చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

'ప్రాణం తీసిన పైసలు' పుస్తకావిష్కరణ

ఇల్లెందు, నవంబర్ 30: టీబీజీకేఎస్ సెంట్రల్ నాయకుడు, సింగరేణి ఉద్యోగి, రచయిత సుదర్శనం రంగనాథ్ రచించిన 'ప్రాణం తీసిన పైసలు' పుస్తకాన్ని దిండిగాల రాజేందర్ ఆవిష్కరించారు. శనివారం ఇల్లెందు సీఆర్ క్లబ్‌లో రంగనాథ్ పదవీ విరమణ సందర్భంగా పుస్తకాన్ని ఆవిష్కరించారు.

వాహనాల తనిఖీ

చర్ల, నవంబరు 30: ఈనెల 2 నుంచి 8వ తేదీ వరకు పీఎల్‌జీఏ వార్షికోత్సవాలు జరపాలని మావోయిస్టులు పిలుపు నిచ్చిన నేపథ్యంలో మావోయిస్టుల ప్రభావిత దండకారణ్య సరిహద్దు చర్ల మండలంలో పోలీసులు శనివారం వాహనాలను తనిఖీలు చేశారు. మావోయిస్టుల ప్రభావిత పూసుగుప్ప ఉంజిపల్లి, వద్దిపేట గ్రామాల నుంచి చర్లకు వచ్చిపోయే వాహనాలు ఆపి ప్రయాణీకుల వివరాలు తెలుసుకున్నారు.

గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

చర్ల, నవంబరు 30: హైదరాబాద్‌కు చెందిన ఎస్ అగ్రిటెక్ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో చర్ల ప్రభుత్వ శాఖా గ్రంథాలయానికి రు.25వేలు విలువచేసే పుస్తకాలు, ఫర్నిచరు వితరణ చేశారు. శనివారం గ్రంథాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అగ్రిటెక్ ఎండీ పూసపాటి అశోక్, పొద్దుటూరి నాగేశ్వరరావు, ఆర్ సీడ్స్ చర్ల ఎండీ డీ రామకృష్ణ, చీమలమర్రి మురళీకృష్ణ, లైబ్రేరియన్ చుక్క భొట్ల వంశీకృష్ణకు అందజేశారు.

హాస్టల్ విద్యార్థులకు స్వెట్టర్లు, డిక్షనరీలు పంపిణీ

బూర్గంపహాడ్, నవంబర్ 30: బూర్గంపహాడ్‌లో ఎస్ఎస్‌డీసీ గర్ల్స్, ఎస్సీ బాయ్స్ వసతిగృహాల్లోని విద్యార్థులకు స్వెట్టర్లు, పాదరక్షలు, డిక్షనరీను తహసీల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు.

సేవాలాల్ సేన అధ్యక్షుడిగా భద్రునాయక్

పాల్వంచ రూరల్, నవంబర్ 30: సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని పాండురంగాపురానికి చెందిన గుగులోత్ భద్రునాయక్‌ను వ్యవస్థాపక అధ్యక్షుడు సబావత్ శ్రీను నియమించారు. హైదరాబాద్‌లో శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో నియామక పత్రాన్ని భద్రూనాయక్‌కు అందించారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

పాల్వంచ, నవంబర్ 30: స్థానిక మొర్రేడువాగు, గుర్రాలకుంట నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను శనివారం ఆర్ఐ రవికుమార్ రెడ్డి పట్టుకున్నారు. కొందరు డ్రైవర్లు ట్రాక్టర్లతో ఉడాయించారు. రెండు ట్రాక్టర్లను ఆర్ఐ సీజ్ చేసి తహసీల్ కార్యాలయానికి తరలించారు.

'ఓపెన్' అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

పాల్వంచ, నవంబర్ 30: తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ నిర్వహిస్తున్న టెన్త్, ఇంటర్ అడ్మిషన్స్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ ఏఐకో-ఆర్డినేటర్ భాస్కర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 2 నుంచి 11వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 98668 06532 నంబర్‌లో సంప్రదించవచ్చని సూచించారు.

ముగిసిన పునఃశ్చరణ తరగతులు

కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 30: కార్పొరేట్‌లోని ఎస్ అండ్ పీసీ ట్రైనింగ్ సెంటర్‌లో సెక్యూరిటీ గార్డులకు పునఃశ్చరణ తరగతులు శనివారంతో ముగిశాయి. జీఎం సెక్యూరిటీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. వృత్తి నైపుణ్యంతో విధులు నిర్వహించేందుకు పునఃశ్చరణ తరగతులు అవసరమని అన్నారు.

కాశీహుస్సేన్‌కు బెస్ట్ మాస్టర్ అవార్డు

కొత్తగూడెం టౌన్, నవంబర్ 30: గత 40 ఏళ్లుగా మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ఇస్తున్న కాశీ హుస్సేన్‌ను 'బెస్ట్ మాస్టర్' అవార్డు వరించింది. ఇటీవల కాజీపేటలో జరిగిన జాతీయ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో ఆయనకు ఈ అవార్డును ది ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు సత్యశంకర్ అందించి, సన్మానించారు.

సబ్‌జైల్‌ను సందర్శించిన జడ్జి

జైలర్‌ను వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ శివనాయక్

భద్రాచలం, నవంబర్ 30: స్థానిక సబ్‌జైల్‌ను ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ శివనాయక్ శనివారం సందర్శించారు. ఖైదీలకు అందుతున్న వసతులపై ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు ఇబ్బందులు కలగకుండా చూస్తున్నారా...అని జైలర్‌ను అడిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజుల తరబడి జైల్‌లో ఉన్నవారికి ఫ్రీ లీగల్ ఎయిడ్ సహాయం అందిస్తామని, జైలు నుంచి బయటకు వచ్చాక మీలో పరివర్తన రావాలని సూచించారు. జడ్జి వెంట సబ్‌జైల్ సూపరింటెండెంట్ ఉపేందర్, ప్యానల్ లాయర్లు శారద, సంధ్య, మాధవి ఉన్నారు.

ఆత్మారామునికి అభిషేకాలు

దుమ్ముగూడెం, నవంబర్ 30: కార్తీకమాసం ఆఖరి శనివారం కావడంతో దుమ్ముగూడెంలోని శ్రీఆత్మారామచంద్రస్వామికి 11 రకాల పండ్ల రసాలతో, పాలు, పంచదార, గంధం, తేనె, వివిధ రకాల పుష్పాలతో కొంపల్లి సత్యనారాయణమూర్తి వేదమంత్రోచ్చరణల మధ్య మహిళా భక్తుల ఆధ్వర్యంలో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని నూతన పట్టువస్త్రాలు, పూలమాలలతో అలంకరించి ధూప దీప నైవేద్యాలతో పూజలు నిర్వహించారు. సింగరయ్యరెడ్డి, దుర్గ దంపతులు, రుక్మిణి, లావణ్య, సంధ్య, శారద, మణి, రవళి, యశోద, భక్తులు పాల్గొన్నారు.

రామయ్యను దర్శించుకున్న రాష్ట్ర అడిషనల్ డీజీ

రామయ్య సన్నిధిలో అడిషనల్ డీజీ శ్రీనివాసరావు

భద్రాచలం, నవంబర్ 30: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామిని శనివారం అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వీవీ శ్రీనివాసరావు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. తొలుత ఆలయ అర్చకులు ఆయనకు స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభం వద్ద పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందించారు. ఆలయంలోని ఉప ఆలయాలు లక్ష్మీతాయారు, అభయాంజనేయస్వామిని దర్శించి పూజలు చేశారు.

రామయ్యను దర్శించుకున్న టీవీ సీరియల్ నటులు

భద్రాచలం, నవంబర్ 30: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామిని శనివారం టీవీ సీరియల్ నటులు సాగర్, మైథిలి, సాయిప్రభులు దర్శించుకున్నారు. తొలుత ధ్వజస్తంభం వద్ద పూజలు నిర్వహించగా అర్చకులు వారికి స్వాగతం పలికారు.

రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్

వీడియో కాన్ఫరెన్స్‌లో కోరం కనకయ్య, జితేశ్ వీ పాటిల్

ఇల్లెందు, నవంబర్ 30: రైతు పండగ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ పాల్గొన్నారు. మండలంలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్ కోయగూడెం రైతువేదికలో జరిగిన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు వేల్పుల బాబురావు, మార్కెటింగ్ డీఎం నరేందర్, త్రినాథ్‌బాబు, ఎంపీడీవో రవీందర్‌రావు, ఎంపీవో గణేష్